

చెక్కును అందజేస్తున్న జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

చిల్పూరు,అక్టోబర్ 4 : మండలంలోని చిల్పూరు, మల్కపూర్, చిల్పూరుగుట్ట లోని గ్రామాలకు చెందిన ఎం సత్యనారాయణ, డీ పోషమ్మ, టీ శ్రీనివాస్‌కు సీఎంఆర్‌ఎఫ్ మంజూరయ్యారు. కాగా, జనగామ జిల్లా యువజన నాయకుడు కేశి రెడ్డి రాకేశ్‌రెడ్డి బుధవారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీని యర్ నాయకుడు పీ కుమార్, నారగోని రాజు, రంజిత్, లింగయ్య, చిల్పూరు మం డల యూత్ అధ్యక్షుడు రవిచంద్ర, యూత్ నాయకులు సున్నాయ్ పాల్గొన్నారు.

## కురుమ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న సంఘం నాయకులు

చిల్పూరు,అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని కురుమ సంఘం కమ్యూ నిటీ భవ న నిర్మాణానికి బుధవారం సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ సహ కారంతో సంఘం అధ్యక్షుడు సుర్ణ లచ్చయ్య భూమిపూజ చేశారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు లచ్చయ్య మాట్లా డారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కురుమ సంఘం కమ్యూనిటీ భవనానికి నిధులు కోరగా, ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 5 లక్షల మంజురు చేయడంతో భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనంతరం కురుమ సంఘం కమ్యూనిటీ భవనం మంజురు చేసిన సందర్భంగా కడియం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్దరాజయ్య, కడియం యువసేన సోషల్ మీడియా నాయకులు అనిల్, భాస్కర్, సాంబరాజు, సంఘం నాయకులు శ్రీనివాస్, వెంకటరాజు, చిన్నరాజయ్య, రాజకొమురయ్య, సమ్మయ్య, రమేశ్, గ్రామ మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన బీఆర్‌ఎస్ శ్రేణులు

చిల్పూరు, అక్టోబర్ 4 : మండలంలోని చిన్నపెండ్యాల పద్మశాలీ సంఘం బీఆ ర్‌ఎస్ శ్రేణులు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బుధ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పార్టీ ఆఫీస్‌లో జాతీయ చేనేత ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షుడు దామోదర్, చిల్పూరు మండల అధ్య క్షుడు రఘునాథ్, యూత్ అధ్యక్షుడు నాగభూషణ్ ఆధ్వర్యంలో చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన పద్మాశాలీ సంఘం నాయకులు ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నపెండ్యాల పద్మశాలీ సంఘం నాయకులు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కడియం శ్రీహరిని భారీ మోజార్టితో గెలిపించు కుటామని వారు తెలిపారు. కార్యక్రమంలో చిల్పూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సమ్మయ్య, బీఆర్‌ఎస్ మండల నాయకుడు తాళ్లపెల్లి రాజ్‌కుమార్, తాళ్లపెల్లి కాంత్రికుమార్, యాదగిరి, కుమారస్వామి,మెరుగు నరసయ్య, గట్టయ్య, అశోక్, సుధాకర్, వెంకటేశ్వర్లు, కోటి, సదానందం, సిదిరా ములు, నారాయణ పాల్గొన్నారు.

## గౌడ ఐక్యవేదిక సంఘానికి ఫంక్షన్‌హాల్‌కు స్థలం కేటాయించాలి

పాలకుర్తి, అక్టోబర్ 4: మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో గౌడ ఐక్యవేదిక సమితికి ఫంక్షన్‌హాల్‌కు ఒక ఎకరాం స్థలం కేటాయించాలని బుధవారం సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ వీరమనేనియాకాంతరావు పంచాయతీ కార్యదర్శి వెంకటచా రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య కమ్మగాని నాగన్న ,కమ్మగాని రమేశ్, మూల మహేశ్,పొన్నం సోమయ్య,సంఘం నాయకులు పాల్గోన్నారు.

## పత్తి సాగులో మెలకువలు పాటించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న సుధారాణి

తరిగొప్పుల,అక్టోబర్4 : పత్తి పంటసాగులో రైతులు గులాబీ రంగు పురుగు నివారణకు లింగ ఆకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ సుధా రాణి సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవ నంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావే శానిక ముఖ్య అతిథిగా హాజరయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గులాబీ రంగు నివారణ కోసం లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, వీరేందర్, వ్యవసాయ అధికారులు అనిల్ కూమర్, రామ్ ప్రసాద్, శంకర్ నారాయణ, మల్లారెడ్డి, మధు శేఖర్, ఏఈవోలు జయశ్రీ, ప్రశాంత్, రేష్మ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్ : కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 4 : మహిళా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నా రు. బుధవారం డివిజన్ కేంద్రంలోని రైతువేదికలో జ డ్పీటీసీ రవి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మె ల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. మండలంలోని 55 మందికి కల్యాణలక్ష్మి, షాది ముభా రక్ చెక్కులను, నియోజకవర్గంలోని ఐదు మండలా లకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గ్రామా లతో పాటు జాతీయ రహదారులపై వంటా వార్పు చేప ట్టి ఉద్యమంలో భాగస్వాములయ్యారని అన్నారు. సా ధించుకున్న తెలంగాణలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగానే కేసీఆర్ కిట్టు, అమ్మఒడి, ఆరోగ్య మహిళ, కల్యాణలక్ష్మి, వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్నారని పర్కొ న్నారు.

**సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయం**

పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వ ఆధ్వర్యంలో పండుగలను నిర్వ హిస్తున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని రైతువేది కలో బతుకమ్మ చీరెల పంపిణీని లాంచనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లా డుతూ నిత్యం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో రాంరెడ్డి, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఆర్‌ఐ రవీందర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, జయపాల్ రెడ్డి, ఎంపీపీలు కందుల రేఖాగట్టయ్య, రడపాక సుదర్శన్, సర్పంచ్ తాటికొండ సురేశ్ కుమార్, నియోజకవర్గ ఆఫీస్ ఇన్‌చార్జి ఆకుల కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సిం హులు, సర్పంచ్‌లు మల్లేశం, ఆప్పలస్వామి, ఆనందం, సొసైటీ డైరెక్టర్, గణేశ్, రంజిత్, రవీందర్, ప్రసాద్, నర్సింహ, మల్లేశ్, పావని తదితరులు పాల్గొన్నారు.

**ఆడబిడ్డలకు వరం.. కల్యాణలక్ష్మి**

జఫర్‌గఢ్: కల్యాణలక్ష్మి ఆడబిడ్డలకు వరమని ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నారు. బుధవారం మండలం లోని తీగారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారం భించారు. అనంతరం రైతు వేదికలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 41 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ ఎంపీపీ కనుకయ్య, తహసీ ల్దార్ ఆంజనేయులు, బీర్‌ఎస్ నాయకులు, మ హిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**చిల్పూరులో..**

చిల్పూరు: మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపి ణీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య, జిల్లా పరి షత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. 72 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ..**

మండలంలోని రాజవరంలో ఇల్లందుల లక్ష్మి అనారో గ్యంతో మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శిం చి, ఆర్థిక సాయంగా రూ .5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తసీల్దార్ సరస్వతి, ఆర్‌ఐ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ వెంకటాస్వామి, మార్కెట్ డైరెక్టర్ హరీశ్, సమక్క–సారలమ్మ ఆలయ చైర్మన్ మోతె శ్రీనివాస్, మండల రైతు విభాగం అధ్య క్షుడు భీములు, పల్లగుట్ట ఉప సర్పంచ్ రాజు, సామా జిక సేవకుడు చిట్యాల దయాకర్, కొండాపూర్ బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్, మండల యూత్ నాయ కులు వరప్రసాద్, మహేందర్, మాజీ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షురాలు రజిత, బీఆర్‌ఎస్ నాయకులు రాజు, ఆనందం, కుమారస్వామి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రోగులకు పరీక్షలు చేస్తున్న మండల వైద్యధికారి రాజమౌళి

చిల్పూరు,అక్టోబర్ 4 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తం గా ఉండాలని మండల వైద్యాధికారి రాజమౌళి ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామపంచాతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈవో బుచ్చిరెడ్డి, ఏఎన్‌ఎం సుమలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకు పథకాలపై గ్రామాల్లో అవగాహన



కళాప్రదర్శనను తిలకిస్తున్న గ్రామస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 4: బ్యాంకు పథకాలపై వీధి నాటకం ద్వారా ప్రజల్లో బ్యాంకు అధికారులు అవగా హన కల్పిస్తు న్నారు. బుధవారం మండలంలోని నమిలి గొండ ఇప్పగూడం గ్రామంలో మ్యూజిక్, మ్యాజిక్ వీధినాటకం ద్వారా డివిజన్ కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబి) ఆధ్వర్యంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, రైతుల క్రాప్ లోన్స్, పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు, ప్రధానమంత్రి సురక్షా బీమా, అటల్ పింఛన్, గోల్డ్ లోన్, వాహనాల లోన్, ఏటీఎం వాడకంతో లాభాలతో పాటు సైబర్ నేరాలపై వీఎస్‌ఆర్ రూరల్ మీడియా ఆధ్వర్యంలో వీ శివశంకర్, వీ రఘురామ్ కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజన్ సురేశ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ స్వామి, శ్యామ, న్యాయం సంపత్ రెడ్డి, వొట్టె రత్నాకర్ రెడ్డి, పల్లె రవి, మంద రాజు, పొగాకు సోమయ్య, ఎల్లగౌడ్, మునిగల రమేశ్, వారాల రాజు, యాకయ్య, రాంనర్స య్య, బ్యాంకు మిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో విద్యార్థుల శ్రమదానం

దేవరుప్పుల, అక్టోబర్ 4: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్ర మంలో భాగంగా మండల కేంద్రంలోని బాలయేసు పాఠ శాల ఎన్‌సీసీ కెడెట్లు బుధవారం శ్రమదానం చేశారు. మం డల పరధిలోని ధర్మగడ్డ తండా– గంగాపురం రోడ్డు గుం తలు పడడంతో 30 ట్రాక్టర్ల మట్టిని తెచ్చి గుంతలు పూడ్చి చదును చేశారు. ఈ పనుల్లో ఎన్‌సీసీ విద్యార్థులకు తోడు పాఠశాల విద్యార్డులు జత కలవడంతో రోజు మొత్తం శ్ర మించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. కాగా, పాఠశాలలో ఢిల్లీలో జరిగిన జీ–20 సమ్మిట్‌లో చర్చించిన అంశాలకు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ సూసాయప్పన్, ఉపాధ్యాయులు ఖాజా నసీరుద్దీన్, మహేశ్, మదన్‌మోహన్, కృష్ణ, మాధవి, అనిత, రమా దేవి, సరిత పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న ఫైర్ స్టేషన్ ఏర్పాటు పనులు..

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 4: మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి. శివునిపల్లిలోని బ్యాంకు ఆఫ్ బరోడ పక్కన గల గెస్ట్ హౌస్ నిరుప యోగంగా ఉండడంతో తాత్కాలికంగా అందులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సం దర్భంగా మూడు రోజులుగా గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది ఏర్పాట్లు చేస్తు న్నారు. 2022 నవంబర్ 17న స్టేషన్ ఘన్‌పూ ర్‌తో పాటు రాష్ట్రంలో మరో 14 ఫైర్ స్టేషన్లకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో, సొంత బిల్గిండ్ లేక పోవడంతో పాటు ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయించడంలో ఆలస్యమైంది. ఎట్టకే లకు మరో రెండు మూడు రోజుల్లో ఫైర్ స్టేషన్ ప్రారంభం కానున్నడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక..

తరిగొప్పుల, ఆక్టోబర్ 4: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా బాలికల పాఠ శాల, హాస్టల్ ప్రారంభోత్సవానికి గురువారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హాజవుతు న్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగ న్మహన్ రెడ్డి తెలిపారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ మండల కోఆర్డనే టర్, రైతు బంధు సమితి కోఆర్డనేటర్, ఫ్యాక్స్ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘా లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.